

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 19 ఆగష్టు 2024 పేజీలు : 04


# రామచంద్రనగర్ చర్చిపై కబ్జాదారుల కన్ను

- చర్చి ఫాస్టర్‌ను బెదిరించి దౌర్జన్యంగా సంతకాలు
- స్పందించిన 4వ పట్టణ పోలీసులు
- కేసు నమోదు చేసి రంగంలోకి దిగిన పోలీసు అధికారులు



రామచంద్రనగర్ చర్చి



రామచంద్రనగర్‌లోని చర్చి భవనం

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని రామ్‌చంద్రనగర్‌లో ఉన్న యోహోవాసమ్మ ప్రార్థనా మందిరం (చర్చి) స్థలాన్ని కొందరు భూ కబ్జా దారులు ఆక్రమించు కోవాలని గత కొద్దిరోజులుగా సన్నాహాలు చేస్తున్నారు. వివిధ రూపాల్లో చర్చి ఆస్తులను కొట్టేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఒక ఆపార్ట్‌మెంట్ లోకి చర్చి ఫాదర్‌ను, ఫాదర్ డ్రైవర్‌ను నిర్బంధించి చర్చి స్థలానికి సంబంధించి బెదిరించి సంతకాలు చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో స్థానిక ఎమ్మెలేతోపాటు మంత్రి లోకేష్‌బాబు పేరు చెప్పి కూడా తమను బెదిరించి చర్చి స్థలాలపై సంతకాలు చేయించుకున్నట్లు చర్చి ముఖ్యులు జిల్లా ఎస్పీకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇటీవల జిల్లాఎస్పీని కలిసి రామ్‌చంద్రనగర్ చర్చి ముఖ్యులు తమకు జరిగిన అన్యాయంపై రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో అనంతపురం నగరంలోని 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది. 163/2024 సెక్షన్ 333, 127 (2), 308(2), 359(3), ఆర్‌డబ్ల్యూ3 కింద పోలీసులు ఎఫ్‌ఐఆర్ కట్టారు. 4 టౌన్ సిఐ సాయినాథ్ నేతృత్వంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. రామచంద్ర నగర్‌లోని యోహోవాసమ్మ ప్రార్థనా మందిరం (చర్చి) పాస్టర్‌కు డ్రైవర్‌గా ఉన్న ఎం.సునీల్‌రాజ్ జిల్లా ఎస్పీకి పై సంఘటనకు సంబంధించి సమర్పించిన ఫిర్యాదులో వివరాలు యదా విధిగా ఇలా ఉంది..

అయ్యా.. నాపేరు సునీల్‌రాజ్ నేను రామచంద్రనగర్‌లో ఉన్న యోహోవాసమ్మ ప్రార్థనా మందిరంలో ఫాస్టర్‌కు డ్రైవర్‌గా గత కొద్ది ఏళ్లుగా పని చేస్తున్నాను. గత గురువారం సాయంత్రం మా చర్చికి సంబంధించి లీగల్ అడ్వైజర్ విజయ్‌బాబుగారిని సైమన్ ఫీటర్ దానం అలియాజ్ కుల్లయ్య ఆయన సంబంధించిన కొందరు వ్యక్తులు దాదాపు 10 నుంచి 20 మంది నిర్బంధించారు. ఈ విషయాన్ని విజయ్‌బాబు మాకు ఫోన్ చేసి తెలపగా పాస్టర్ అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్తూ నన్ను కూడా తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లగానే మా పాస్టర్‌ను నన్ను కూడా నిర్బంధించి కర్రలతో బెదిరించడంతోపాటు బూతులు తిట్టారు. మా పాస్టర్‌ను, లీగల్ అడ్వైజర్ విజయ్‌బాబును బెదిరించి కొన్ని పత్రాల మీద సంతకాలు తీసుకున్నారు. మా మొబైల్‌ఫోన్లను లాక్కుని చర్చిని ఖాళీ చేసి వెళ్లాలని లేకుంటే చంపుతామని బెదిరించినట్లు సునీల్‌రాజ్ ఫిరా ్యదులు పేర్కొన్నారు. సైమన్ పీటర్, దానం అలియాజ్ కుల్లయ్య నుంచి ప్రాణహాని ఉందని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మేము అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులమని, మాకు మంత్రి లోకేష్‌బాబు అండదండలు ఉన్నాయని, చర్చి మేటర్‌ను సెటిల్ చేయాలని మ ంత్రి చెప్పాడని, తమను బెదిరించి సంతకాలు చేయించుకున్నవారు చెప్పినట్లు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో సునీల్‌రాజు పేర్కొన్నారు. ఇదే విధంగా రామచంద్రనగర్ చర్చి ఫాస్టర్ మిస్టర్ డేవిడ్, చర్చి సభ్యులు ఎన్.మురళీమోహన్, పి.పాల్, బి.నాగరాజు, ఎం.సునీల్‌రాజ్, బర్నాబాస్, జగన్‌మోహన్, కె.నవీన్, ఎం.ఎ.విజయ బాబులు విడుదల చేసిన ఒక అధికారిక ప్రకటనలో కూడా స్థానిక అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మంత్రి లోకేష్‌బాబు పేర్లు చెప్పి తమను బెదిరించి పత్రాలపై సంతకాలు దౌర్జన్యంగా చేయించు కున్నారని, అందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. 4వ పట్టణపోలీసులు కేసు నమోదు చేయడంతో పోలీసు అధికారులు రంగంలోకి దిగి నిజానిజాలను వెలుగులోకి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మద్యం జోరు...పట్టించుకోరు..!

- ఆదమరచి నిద్రపోతున్న అబ్కారీశాఖ - పట్టించుకోని పోలీసు శాఖ



మండలంలో విచ్చల విడిగా సాగుతున్న నాటుసారా విక్రయాలు



తెల్లవారకనే యాడికి కుంటలో కూత పెడుతున్న మద్యం

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 18, ప్రభాతవార్త**

*మండలంలో చాలా చోట్ల రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం, నాటుసారా విక్రయాలు జోరుగా సాగు తున్నాయి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, పోలీసు శాఖ చెబుతున్నా అమలులో పరిస్థితి భిన్నంగా ఉంది. చాలా గ్రామాల్లో చట్ట విరుద్ధంగా గొలుసు దుకాణాలు వెలసినా అబ్కారీ శాఖ ఆదమరచి నిద్రపోతోంది. ఇక స్థానిక పోలీసులు అడపాదడపా చేస్తున్న దాడులు మద్యం, నాటుసారా విక్రయాలను ఏ మాత్రం అరికట్టలేక పోతున్నాయి.*

మండల కేంద్రంలోని కుంటలో తెల్లవారక ముందే గొలుసు దుకాణాల్లోని మద్యం, నాటుసారా కోళ్లై కూస్తున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరుచుకునేలోపు ఒక్కో సీసా మీద రూ. 50 లు నుంచి రూ.100 లు వరకు గొలుసు దుకాణాల నిర్వహకులు వసూలు చేస్తున్నారు. ఇక్కడ మద్యం విక్రయించే వ్యక్తి అమ్యామ్యాలు ముట్టచెప్పడానికే నెలకు రూ. 1 లక్ష వరకు ఖర్చు చేస్తున్నాడంటే వ్యాపారం ఎంత జోరుగా సాగుతోందో తెలుసుకోవచ్చు. కైపు కావాలంటే కుంటలోకి వెళ్లాల్సిందేనంటూ మందుబాబులు పొద్దున్నే కుంటలోని విక్రయదారుల వద్దకు దారి కుడుతున్నారు. పోలీసులు సంచరిస్తున్న కొద్దిసేపు మద్యం బాబులు ఎక్కడుంటే అక్కడికి ద్విచక్రవాహనాల్లో వెళ్లి మరీ విక్రయిస్తున్నారు. ఇంత పొద్దున్నే మీకు ఏ వెధవలు మందు అమ్ముతున్నారని ఇళ్ల వద్ద మహిళలు మందుబాబులపై చిందులేస్తుండటం గమనార్హం.

యాడికి కుంటలోనూ, రాయలచెరువులోని పెట్రోలు బంకుల వద్ద, ప్రభుత్వ మద్యం దుకాణం సమీపంలోనూ మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కుంటలో బంకులవద్ద వరుసకో వ్యాపారి అన్నట్లు నాటుసారా విక్రయాలు సాగిస్తున్నారు. ఇక నాటుసారా ఘాటు మండల వ్యాప్తంగా జోరందుకుంది. బోయరెడ్డిపల్లి పెన్నా సిమెంట్ చెక్‌పోస్టు వద్ద ఇతరులెవరైనా అమ్మితే నరుకుతాం అంటూ కొడవలి పట్టుకొని తిరుగుతూ ఒక వ్యక్తి నాటుసారా విక్రయిస్తున్నాడంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తూట్రాళ్లపల్లి, పుప్పాల తాండ, బోయరెడ్డిపల్లి, లక్షుంపల్లి తదితర గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలపై పదుల సంఖ్యలో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, నాటుసారా తయారీ ఓ అనధికార కుటీర పరిశ్రమలా విస్తరిస్తోందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక సందర్భాలతో పాటు మద్యం దుకాణాలు మూసివేత సమయాల్లో గొలుసు దుకాణాదారులకు ప్రతి గంటా పండగే అన్నట్లుం టుందని చర్చ సాగుతోంది. ఇంత విచ్చల విడి విక్రయాలు సాగుతున్నా అబ్కారీ, పోలీసు శాఖలు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత ఉన్నతాధికారులైనా గొలుసు మద్యం, నాటుసారా విక్రయాలపై దృష్టి సారించాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.

# భద్రంగా తుంగభద్ర జలాశయం

- విజయవంతంగా స్టాప్ లాగ్ గేట్ అమరిక.... డ్యాంలో మళ్లీ నీటి సేకరణ ప్రారంభం
- కార్యాచరణలో పాల్గొన్న సిబ్బందికి మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్‌చే రూ.50 వేలు చొప్పున బహుమానం



ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడిని అభినందిస్తున్న జిల్లా మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్

**బళ్లారి, ఆగస్టు18, ప్రభాతవార్త**

తుంగభద్ర జలాశయం 19వ క్రస్ట్ గేట్ స్థలంలో తాత్కాలిక గేటు ఏర్పాటు పూర్తి అయ్యేందుకు 15 గంటల సమయం తీసుకుంది. నిపుణులు తెలిపిన ప్రకారం జలాశయం నుంచి వృథాగా వెళ్తున్న నీటి ప్రవాహం నిలిపివేయడం జరిగింది. ప్రస్తుతం నిర్మించిన తాత్కాలిక గేటు నుంచి స్వల్ప స్థాయిలో నీరు పోతుండడం సహజమేనని, దాని నుంచి పెద్ద నష్టమేమీ లేదని, ఎలిమెంట్ కార్యాచరణకు నేతృత్వం వహించిన ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడు తెలిపారు. క్రస్ట్ గేటు అయ్యి ఉంటే ఒక చుక్క నీరు కూడా కిందికి పారదు. అయితే ఇది తాత్కాలిక స్టాప్ లాగ్ వ్యవస ్థ. ఐదు గేటు ఎలిమెంట్లను ఒకదానిపై ఒకటి అమర్చి చేసిన గేటు కాబట్టి మధ్యలో ఎలిమెంట్ల సందుల్లో నుంచి కొద్దిపాటి నీరు లీకేజీ అవ్వడం సహజమని పేర్కొన్నారు. అయినా రబ్బర్ బుష్‌లు ఏర్పాటు చేసి భారీ స్థాయిలో నీరు లీకేజీ కాకుండా తగ్గించినట్లు తుంగభద్ర బోర్డు అధికారులు తెలిపారు. ఈనెల 10వ తేదీన రాత్రి క్రస్ట్ గేట్ తెగిపోయినా ఘటన జరిగింది. దీంతో 36 టీఎంసీలకు పైగా నీరు నదికి వదిలిన పరిస్థితి తలెత్తింది. తాత్కాలిక గేటు నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టి ఉధృతంగా ఉన్న నీటి ప్రవాహంలోనే గేటు ఎలిమెంట్లను దింపి నీటి ప్రవాహాన్ని అడ్డుకుని డ్యాంలోని సుమారు 30 టీఎంసీల మేరకు నీటిని నది ద్వారా సముద్రంపాలు కాకుండా అరికట్టారు. దీంతో రైతాంగం ఊపిరి పీల్చుకుంది. మలినాడు ప్రాంతంలో తిరిగి ఉత్తమ రీతిలో వర్షాలు కురుస్తుండడంతో తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో ఊపందుకుంది. ఆదివారంనాడు 44,038 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయ్యింది. ఔట్ ఫ్లో 10,692 క్యూసెక్కులు మాత్రమే ఉంది. ముఖ్యంగా ఈ నీటిని తుంగభద్ర డ్యాం కుడి, ఎడమ దిగువ కాలువలతో పాటు విజయనగర కాలువలకు వదులుతున్నారు. డ్యాంలోని అన్ని గేట్లను బంద్ చేయడంతో నదికి నీరు పారడాన్ని పూర్తిగా నియంత్రించారు. 19వ తాత్కాలిక గేటు నుంచి కేవలం 100 క్యూసెక్కుల మేరకు మాత్రమే నీరు లీకేజీ అవుతుందని సమాచారం ఉన్నా అధీకృతంగా బోర్డు అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వలేదు. డ్యాంలో ఆదివారంనాటికి 72.79 టీఎంసీల మేరకు నీటి నిల్వ ఉండగా సోమవారంనాటికి మరో మూడు అడుగులు దాకా నీరు చేరి 75 టీఎంసీలకు చేరే అవకాశం ఉంది. డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 105.78 టీఎంసీలు కాగా, ఇన్‌ఫ్లో ఇదే రీతిలో కొనసాగితే 10 నుంచి 15 రోజుల్లో 90 టీఎంసీలకు చేరవచ్చని అంచనా. ప్రస్తుతం రైతుల ఒక పంటకు తాగునీటికి మిగతా 2లో...

## కళ్యాణదుర్గం ప్రిమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్

# ఉత్కంఠ పోరులో కార్తిక్ కింగ్ జట్టు విజేత

- మంత్రి సవితమ్మ చేతుల మీదుగా విజేత కప్‌తో పాటు రూ.2లక్షల నగదు అందుకున్న జట్టు





కళ్యాణదుర్గం ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో విజేత కప్ అందుకుంటున్న కార్తిక్ కింగ్స్ జట్టు



**కళ్యాణదుర్గం, అగస్టు 18 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణదుర్గం ప్రిమియర్ లీగ్ (కెపిఎల్) పోటీల్లో అదివారం ఫ్లడ్‌లైట్ల వెలుగులో ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ పోటీల్లో ఫైనల్‌కు చేరుకున్న గరుడా జ్ఞానభారతి జట్టు, కార్తిక్ కింగ్స్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన కార్మిక్ కింగ్స్ జట్టు 8 ఓవర్లలో 69 పరుగులు చేసింది. 70 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గరుడా జ్ఞానభారతి పోరాటంతో 67 పరుగులు చేసి విజయం అంచుల వరకూ చేరింది. చివరి ఓవర్లో చివరి బంతికి 3 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో చివరి బంతిని అడలేకపోవడంతో కార్తిక్ కింగ్స్ జట్టు విజేతగా నిలించింది. ఐపిఎల్ తరహాలో ఎంతో ఉత్కంఠగా సాగిన మిగతా 2లో...

# ఘనంగా వధాన్య జన సొసైటీ వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 18 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ పరిధిలోని పంగల్‌రోడ్డు వద్ద వున్న ఆర్డీటి ఎలాలజీ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన వధాన్య జన సొసైటీ 13వ వార్షికోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత కలిసికట్టుగా ముందుకు సాగాలని, మరిన్ని గొప్ప ఆలోచనలతో ఆవిష్కరణలతో సమాజ శ్రేయస్సుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సమాజం పట్ల బాధ్యత కలిగిన యువత విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పుల గురించి సమాజం పట్ల వుండాల్సిన బాధ్యత గురించి తెలిపారు. వధాన్య జన సొసైటీ చేస్తున్న కార్యక్రమాల ద్వారా వారి ఆలోచనలతో నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అభినందించారు. సమాజం గురించి ఆలోచించే యువత వధాన్య జన సొసైటీలో వున్నారని వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వధాన్య జనసొసైటీ 13వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇనుప కండలు, ఉక్కు నరాలు కలిగిన యువత దేశ శ్రేయస్సు కోసం సమాజ సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన మార్గనిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మాట్లాడుతూ వధాన్య జనసొసైటీ కార్యక్రమాలను అభినందిస్తూ మరింత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి, టిఎన్ రాష్ట్ర ఐటి అడ్వైజర్ డాక్టర్ జెఎ చౌదరి, ఆర్డీటి ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, కన్ఫామ్ టికెట్ సిఇఒ శ్రీపాదవైద్య, ప్రముఖ ఐటి నిపుణుడు రామ్‌కుమార్‌వర్మ, పర్యావరవేత్త లెనిన్‌బాబు, డిస్కవరీ అనిల్, వధాన్య జన సొసైటీ ఫౌండర్ అశోక్‌పడపాటి, వధాన్య జన సొసైటీ కో ప్రెసిడెంట్ అరుణ్, వధాన్య మిత్రబృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హాజరైన వారు

# పురాతన ఆలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

- ఆలయాల శిల్పకళ అద్భుతం



జిల్లా కలెక్టర్ దంపతులకు స్వామివారి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదిస్తున్న అర్చకులు

**తాడిపత్రి అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని విజయనగరరాజుల కాలం నాటి పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ కుటుంబసమేతంగా సందర్శించారు. ముందుగా వారికి శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దంపతులు శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. అలాగే ఆలయ విశిష్టతను అర్చకులను అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, గంగాధర్‌శర్మలు స్వామివారి ప్రసాదాలను అందచేసి శాలువాతో సత్కరించి ఆశీర్వచనం చేశారు. ఆలయం నైరుతిమూలన మిగతా 2లో...

# జిల్లాలో పలు చోట్ల వెహికల్ అండర్ పాస్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి

- అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ
- కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారికి లేఖ రాసిన ఎంపి



పలు స్థలాలను పరిశీలిస్తున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో పలు చోట్ల వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ కోరారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శశాఖ మంత్రి నితిన్‌గడ్కరికి ఎంపి లేఖ రాశారు. వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు విషయమై నగరంలోని రుద్రంపేట, కళ్యాణదుర్గంరోడ్డు, బళ్లారిరోడ్డు, తపోవనం సర్కిల్‌లో ప్రమాదంలు జరుగుతున్న ప్రాంతాలను నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో స్థానికుతలతో మాట్లాడి వివరాలు సేకరించామని ఎంపి తెలిపారు. ఇటీవల పలు ప్రాంతాల్లో జరిగిన పెద్ద ప్రమాదాల నేపథ్యంలో ప్రజా భద్రత కోసం, ట్రాఫిక్ సమస్యలను పరిష్కారం చేయడం కోసం మిగతా 2లో...

02ATP18_02ATP18.qxd 18-08-2024 PM 11:13 Page 1



## వస్త్ర దుకాణంలో చోరీ


చోరీ జరిగిన దుకాణం

హిందూపురం టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని రెండవ పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ వస్త్ర దుకాణంలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. 10 వేల రూపాయల నగదు, 10 జతల దుస్తులను దుండగులు ఎత్తికెళ్లినట్లు రెండవ పట్టణ సిఐ కరీం తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని శాంసంగ్ షోరూమ్ షెట్టర్ తెరిచి చోరీకి పాల్పడ్డారని అయితే షోరూమ్‌లో ఏమి ఎత్తుకెళ్లలేదని సిఐ తెలిపారు.

## మృత్యువుతో పోరాడుతున్న అనాధ వృద్ధుడు


అనాధ వృద్ధుడు

అమరాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త

అమరాపురం బస్టాండ్‌లో గత 15 రోజులుగా అనారోగ్యంతో ఓ అనాధ వృద్ధుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. వృద్ధుని కాళ్లకు గాయాలై పురుగులు పడి లేవలేక జీవశ్చవంలా పడి వున్నాడు. ఈ సంఘటన చూపరుల హృదయాన్ని కలిచివేసింది. ఆర్టీసి బస్టాండ్‌లో పడి వుండడం వల్ల చుట్టుపక్కల వ్యాపారస్తులు అతని నుండి వచ్చే దుర్వాసన భరించలేక గ్రామ పంచాయతీ అధికారులకు తెలియచేయడంతో పారిశుధ్య కార్మికులు అతన్ని ట్రాక్టర్‌లో అమరాపురం చెరువు వద్ద వున్న పాడుబడిన రూములో వదిలివచ్చినట్లు సమాచారం.

గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా గత రెండు రోజులుగా తినడానికి తిండి, తాగడానికి నీరు అందిస్తున్నామని తెలియచేశారు. అయితే ఆ వృద్ధుడి పరిస్థితి దయనీయంగా వుంది. కనీసం పడుకున్న వ్యక్తి లేచి కూర్చుని తిండి కూడా తినలేని పరిస్థితిలో కాళ్లకు పురుగులు పడి తీవ్ర బాధను అనుభవిస్తున్నాడు. అతని పేరు తంబి అని తమిళనాడు నుండి గత 20 సంవత్సరాల క్రితం అమరాపురం వచ్చి హోటల్ కూడా నడిపేవాడని అయితే అతనికి నా అనే వారు ఎవరూ లేకపోవడంతో ఇలా అనాధగా పడి వున్నాడని బస్టాండ్ ప్రాంతంలోని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. కనీసం వైద్యాధికారులైన మానవతా హృదయంతో స్పందించి అతనికి వైద్య సేవలు అందిస్తే అతని ఆరోగ్యం కుదుటపడే పరిస్థితి వున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విజయ్‌కుమార్


వినయ్ కుమార్

గుడిబండ, ఆగస్టు 18 ప్రభాతవార్త

కొడిగేపల్లి ఎపిఆర్ జెపిసి కళాశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గుడిబండ మండల పరిధిలోని చిగతుర్పి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి భోజరాజు కుమారుడు బి.వినయ్‌కుమార్ ఆదివారం హిందూపురం పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో జరిగే యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,కళాశాల సిబ్బంది వినయ్ కుమార్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## చిరంజీవి జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం

- అభినందించిన శ్రీనివాస్‌మూర్తి


రక్తదానం చేస్తున్న దృశ్యం

గుడిబండ, ఆగస్టు 18 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సినీ నటుడు చిరంజీవి జన్మదినం సందర్భంగా చిరంజీవి అభిమానులు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి హాజరై రక్తదానం శిభిరం నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, ఎంపిటిసి వనజా శశిధర్, డాక్టర్ కృష్ణమూర్తి, లాయర్ శివకుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరామప్ప, టిఎన్ఎస్ఎఫ్ అద్యక్షుడు రంగా యాదవ్, శ్రీకాంత్, వెంకటరమణ, నాగేంద్ర, జనసేన మండల అధ్యక్షులు మంజునాథ్, నాగరాజు, చిరంజీవి అభిమానులు నాగరాజు (చిరు) పవన్ కుమార్, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో అన్నదానం


అనాధలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అభిమానసంఘం ఆధ్వర్యంలో కొత్తూరులో వున్న స్వీట్ అగాపే సేవియర్ ట్రస్ట్ అనాధాశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల పాటు చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాధలకు అన్నదానం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు పాటిల్ సురేష్‌రాయల్, ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, అశ్వనాగప్ప, చిన్నవెంకటేష్, వెంకటరాముడు, రాజా, ఓబులేసు, సుంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్


కలెక్టర్ దంపతులకు చింతలరాయుని ఆలయ చరిత్ర వివరిస్తున్న అర్చకులు

**మొదటిపేజీ తరువాయి...** వర్షాలకు పడిపోయిన పైకప్పును మరమ్మతు చేయించాలని అర్చకులు కలెక్టర్‌ను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయానికి కలెక్టర్ దంపతులు చేరుకోగానే ఆలయ సిబ్బంది, అర్చకులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీచింతల వేంకటరమణస్వామి, శ్రీఆనందవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీస్వామి ఆలయ చరిత్రను వివరించి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వచనం చేశారు. ఆలయాల సందర్శన సమయంలో జిల్లా కలెక్టర్ కొన్ని అంశాలను, సమస్యలను గమనించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పురాతన ఆలయాలు చాలా అద్భుతంగా వున్నాయని ఆలయాల సందర్శనకు వచ్చే పర్యాటకులు, యాత్రికులు, భక్తుల సౌకర్యార్థం గదులు, టాయిలెట్లు, ఆలయ చరిత్రను తెలిపే గైడ్స్, సిట్ ఔట్స్ ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంబడి పురావస్తుశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వి.రజిత, తాడిపత్రి ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఆంజనేయప్రసాద్, మున్సిపల్ కమీషనర్, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ పర్యవేక్షకుడు ఆదినారాయణరెడ్డి, అర్చకులు, సిబ్బంది వున్నారు.

## జిల్లాలో పలు చోట్ల వెహికల్ అండర్ పాస్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి




పలు స్థలాలను పరిశీలిస్తున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**మొదటిపేజీ తరువాయి...** చాలా చోట్ల వెహికల్ అండర్ పాస్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేఖలో ఎంపి విజ్ఞప్తి చేశారు. పాదచారుల భద్రతను మెరుగుపర్చాలని, ప్రమాదాలు, మరణాలను తగ్గించాలని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని, స్థానికులకు కనెక్టివిటీని మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని 12 ప్రాంతాల్లో వెహికల్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయడం అత్యవసరమని ఎంపి కోరారు. ఎన్‌హెచ్-544డిలో తాడిపత్రి రహదారిలో గజరాంపల్లి క్రాస్ వద్ద వెహికల్ అండర్‌పాస్ ఏర్పాటు చేయాలి, తరచుగా పాదచారులకు, వాహనానికి మధ్య ఘర్షణలు జరుగుతున్న కారణంగా నీలూరు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద, ఎన్‌హెచ్ వెంట అభివృద్ధి కారణంగా పామిడి వద్ద పెన్నా వంతెన సమీపంలో, ఇల్లూరు గ్రాస్/తరిమెల క్రాస్ వద్ద, రాంనగర్ (వడియంపేట) అండర్‌పాస్ లేకపోవడం వల్ల రద్దీ, ప్రమాదాలను ఎదుర్కొంటోందన్నారు. అలాగే నిత్యం ప్రమాదంలు జరిగే తపోవనం జంక్షన్ వద్ద హై మాక్స్ లైట్లను ఏర్పాటు చేయాలని, 12 వేస్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వెహికల్ అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని, సాక్షి క ఆర్యాలయం, జెఎన్టిఇయు రోడ్డును కలుపుతున్న ప్రసన్నాయనపల్లి క్రాస్ వద్ద, ఎన్‌హెచ్-42 తిరుపతి హైవేని కలిపే రాప్తాడు జంక్షన్ వద్ద, రాంనేపల్లి క్రాస్ రోడ్ల వద్ద, ఎన్‌హెచ్-42 తిరుపతి హైవేని కలిపే హంపాపురం క్రాస్ వద్ద, మరూరు క్రాస్ రోడ్ల వద్ద వెహికల్ అండర్‌పాస్‌ను ఏర్పాటుచేయాలని ఎంపి కోరారు.

## బళ్లారి తాలూకాలో దంచి కొట్టిన వాన....

మాజీ మంత్రి శ్రీరాములు భేటీ, పరిశీలన


మోకా గ్రామంలో కురిసిన భారీ వర్షానికి హానీకి గురైన లోతట్టు ప్రాంతాల ఇళ్ల ప్రజలతో జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, ఆగస్టు18, ప్రభాతవార్త

బళ్లారి తాలూకాలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రూరల్ క్షేత్రం పరిధిలోని మోకా గ్రామంలో వర్షపునీరు లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి చేరడంతో ఇళ్లల్లో ఉన్న నిత్యావసర సరుకులు, వస్తువులు తడిచిపోవడంతో తీవ్ర నష్టానికి గురైనట్లు, గ్రామానికి భేటీ చేసిన మాజీ మంత్రి బి.శ్రీరాములు వద్ద ప్రజలు వాపోయారు. సుమారు 300కు పైగా ఇళ్లల్లో నీరు చేరడంతోపాటు తమ పొలాల్లో మోకాళ్లలోతు నీరు వరద రావడంతో వేసుకున్న వరినాట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో తమ జీవనం అస్తవ్యస్తమయ్యిందని చెప్పారు. పరిశీలించిన మాజీ మంత్రి శ్రీరాములు నష్టపోయిన ప్రజలకు, రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలని, ఈ మేరకు తాను జిల్లాధికారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమాచారం తెలుపుతానని హామీ ఇచ్చారు.

## విలేకరి మాతృమూర్తి మృతి

గుత్తి, ఆగస్టు 18 ప్రభాతవార్త

గుత్తిఆర్ఎస్‌కి చెందిన ఓ ప్రముఖ దినపత్రిక విలేకరి చాంద్‌బాష మాతృమూర్తి బహబూబ్‌బీ (80) మృతి చెందారు. ఆమె గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుండేది. స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఆమె మరణం పట్ల మాజీసర్పంచు హుసేన్‌పీరా, సీనియర్ పాత్రికేయులు అబ్దుల్‌సుబాన్, గోవిందరాజులు, అయూబ్‌బాష, మస్తానప్ప, రమేష్, శేఖర్‌గౌడ్, తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఇరిగేషన్ కెనాల్ ఎత్తును పెంచి సమస్యలు పరిష్కరిస్తాం

ధర్మవరం రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త


మాట్లాడుతున్న హరీష్

పట్టణంలోని వరలక్ష్మి థియేటర్ వెనక ఉన్నఇరిగేషన్ కెనాల్ ఎత్తును పెంచి సమస్యను పరిష్కరించే విధంగా కృషిచేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అనుచరులు హరీష్ తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల రెండు రోజులుగా వర్షం అధికంగా రావడంతో కాలువ చిన్నది కావడంతో కాలువలోని నీరు వర్షపు నీరు రోడ్డుపైకి రావడం, ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలిగాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని కమిషనర్ రామ్‌కుమార్‌తో స్థలాన్ని వారు పరిశీలించారు. ఇక్కడ కాలువ చిన్నదిగా ఉండడంతో వర్షపు నీరు డ్రైనేజీ నీరు వీధిలోకి రావడం జరుగుతుందని, ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు. గతంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో కాంట్రాక్టర్లు ఈ విధంగా చేయడం వల్లనే ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తెనాలి ఎత్తు వెడల్పు పెంచడానికి అవసరమైన మరమ్మత్తు అంచనాలను సిద్ధంచేస్తామని తెలిపారు. ఈ పరిశీలన హామీ పట్ల అక్కడి వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ధర్మవరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా ఎస్ ప్లస్ కోర్స్ నిర్వహణ


మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ పెద్దారెడ్డి

ధర్మవరం రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త

పట్టణంలో సత్యకృప డిగ్రీ కాలేజ్‌లో యువతలో చైతన్యం కోసం రవిశంకర్ గురువు రూపొందించిన ఎస్ ప్లస్ కోర్సును నిర్వహించడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ పెద్దారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కోర్సులో భాగంగా ఆత్మవిశ్వాసంని ఎలా పెంపొందించుకోవాలి, ఒత్తిడిని ఎలా జయించాలి, మనోబలం, ఉత్సాహం, క్రమశిక్షణగా ఎలా ఉండాలి, తదితర విషయాలపైన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ధర్మవరం పట్టణంలో యువత కోసం మొట్టమొదటిసారి నిర్వహించిన ప్రోగ్రామ్ అని, ఇందులో భాగంగా ధర్మవరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు మణికంఠ,శ్రీకాంత్, సిరి కల్చర్ ఈశ్వరయ్య, వెంకటనారాయణ, మల్లయ్య, ప్రమీళ, వైష్ణవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## ధర్మవరం రూరల్ సిఐగా ప్రభాకర్ బాధ్యతలు

ధర్మవరం రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త



ధర్మవరం రూరల్ సిఐగా ఎస్.ప్రభాకర్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ధర్మవరంరూరల్, బత్తలపల్లి పోలీస్‌స్టేషన్లకు సిఐగా విధులు నిర్వర్తిస్తారు. ఇక్కడ ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న సిఐ ఆరోహరణరావు పుట్టపర్తి వీఆర్‌గా బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన నతూన సిఐ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. స్టేషన్‌లోని ఉద్యోగులతో సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ స్టేషన్‌కి మంచి గుర్తింపు తేవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది సిఐకు అభినందనలు తెలిపారు.

## నేడు ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరంకు రాక

ధర్మవరం రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ సోమవారం ధర్మవరంకి రానున్నారని బిజెపి కార్యాలయం వారు తెలిపారు. వీరి పర్యటన వివరాలలో ఉదయం 9:30 గంటలకు సిబిఎన్ ఫంక్షన్ హాలులో రక్షాబంధన్ కార్యక్రమంలో, సాయంత్రం ఐదు గటలకు కాలేజీ గ్రౌండ్‌లో జరిగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలోనూ, అనంతరం సాయంత్రం 6 గంటలకు ధర్మవరం నుంచి బెంగుళూరుకు బయల్దేరనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

## రక్తదానం చేసిన సర్పంచు కరుణాకర్‌గౌడ్


రక్తదానం చేసిన సర్పంచు కరుణాకర్‌గౌడ్

గుడిబండ, ఆగస్టు 18 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో చిరంజీవి జన్మదిన సందర్భంగా చిరంజీవి అభిమానులు నిర్వహించిన రక్తదానం శిభిరంలో స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ.. మ ఒడలంలోని చిరంజీవి అభిమానులు రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షిస్తూ చిరంజీవి అభిమానులు మందలపల్లి నాగరాజు, వసంతకుమార్, మ ంజునాథ్, శేషాద్రి శాంత, పుట్టలింగ, మంజునాథ్, యశోధకుమార్, రాము తదితర చిరంజీవి అభిమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, నరసింహమూర్తి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 23 గొర్రెలు ఒక ఆవు మృతి


పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలు, ఆవు

గాండ్లపెంట, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మల పంచాయితీలో పోతినేపల్లికి చెందిన వెంకటరమణ అనే రైతు గొర్రెలను మేపుతుండగా వర్షం పడడంతో ఉరుములు మెరుపులకు పిడుగు పడి 23 గొర్రెలు, ఒక ఆవు మృతి చెందాయి.రైతు గొర్రెలు చనిపోవడం చూసి రోదిస్తున్నారు. అయితే నష్టం మూడు లక్షలపైగా ఉంటుందని పేర్కొన్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

## భారీ వర్షంతో నీట మునిగిన వరి పంట


న్యామద్దల రైతు వరి పంట నీట మునిగిన దృశ్యం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త


వెల్దుర్తి గ్రామం రైతు వరి పంట నీట మునిగిన దృశ్యం

చెన్నేకొత్తపల్లి మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రెండు గ్రామాలులోని వరిమడులు నీటి మునిగిపోయాయి. మండల వ్యవసాయ అధికారి తెలిపిన వివరాల మేరకు, న్యామద్దల గ్రామానికి చెందిన తలారి చిన్న ముత్యాలప్ప కుమారుడు కాటమయ్యకు చెందిన సర్వే నెంబర్ 32-2ఎలో మూడు ఎకరాల విస్తీర్ణంలో వరి మడి నాటారు. అదే విధంగా వెల్దుర్తి గ్రామానికి చెందిన దానయ్య పెద్దిరెడ్డి కుమారుడు చెన్నారెడ్డిలకు చెందిన రెండు ఎకరాల వరి మడి సాగు చేయడం జరిగింది. అయితే శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వెల్దుర్తి న్యామద్దల గ్రామాలకు చెందిన ఇరువురు రైతుల వరి మల్లు నీటమునిగాయి. బాధిత రైతులు చెన్నేకొత్తపల్లి, మండల వ్యవసాయ అధికారి ఉదయకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆదివారం ఏఓ సదరు రైతుల పొలాలకు వెళ్లి చూసి పరిశీలించి పంట నష్టాన్ని నమోదు చేశామని తెలిపారు.

## భద్రంగా తుంగభద్ర జలాశయం


స్టాప్ లాగ్ గేట్ కార్యాచరణలో పాల్గొన్న సిబ్బందికి నగదు బహుమానంతో సత్కరిస్తున్న కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ తదితరులు


టీబీ డ్యాం గేట్లు బంద్ చేసిన తర్వాత నదికి నీటి ప్రవాహం లేక బోసిపోతున్నప్పటి దృశ్యం

**మొదటిపేజీ తరువాయి...** ఎటువంటి విఘాతంలేదని, స్వతహా క్రస్ట్ గేట్‌ల నిపుణుడు కన్నయ్యనాయుడు తెలిపారు.

### కార్యాచరణలో పాల్గొన్న సిబ్బందికి సన్మానం....

### రూ.50 వేల బహుమానం వితరణ

తాత్కాలిక గేటు విజయవంతంగా ఏర్పాటు చేయడంతో కార్యాచరణలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు, సిబ్బందిని జిల్లా మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్ ప్రకటించినట్లుగా ఆదివారం మధ్యాహ్నం టీబీ డ్యాం ప్రాంతంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మంత్రి సొంత ఖర్చుతో వారికి బహుమతి ప్రకటించిన రూ.35 లక్షల మొత్తాన్ని ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున నగదును కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ చేతులమీదుగా అందజేసి ఆత్మీయంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్ నాలుగు రోజులపాటు హొస్పేట నగరంలోనే తిష్ట వేసి నిరంతరం స్టాప్ లాగ్ గేట్ కార్యాచరణ పనులను పరిశీలించారని, కేబినేట్ సమావేశంలో పాల్గొనాల్సి ఉన్నందున మంత్రి శనివారంనాడే బెంగళూరుకు బయలుదేరి వెళ్లారని, అయితే సన్మాన కార్యక్రమాన్ని తనకు అప్పగించినందున సిబ్బందిని అభినందిస్తూ మంత్రి అందజేసిన బహుమానాన్ని వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

తుంగభద్ర ఆయకట్టు ప్రాంతం రైతుల జీవనాడిగా ఉన్న టీబీ డ్యాం క్రస్ట్ గేట్ కూలిపోగా అతి తక్కువ సమయంలో ప్రాణాలు లెక్కజేయకుండా సాహసోపేతంగా స్టాప్ లాగ్ గేట్‌ను అమర్చి రైతుల్లో ఆశలు చిగురింపజేశారని, వృథాగా పోతున్న నీటిని కాపాడి ఈ ప్రాంతం ప్రజలకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీబీ డ్యాం బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ప్రిమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్

## ఉత్కంఠ పోరులో కార్తిక్ కింగ్ జట్టు విజేత



**మొదటిపేజీ తరువాయి...** కెపిఎల్ పోటీలు ఎంతో అలరించాయి. ఉత్కంఠ పోరులో విజేత జట్టు కార్మిక్ కింగ్స్‌కు రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి చేతుల మీదుగా విజేత కప్‌తో పాటు రూ.2లక్షల ప్రోత్సాహకబహుమతిని కూడా అందజేసారు. రన్నర్ కప్‌ను గెలుచుకున్న గరుడ జ్ఞానభారతికి లక్ష రూపాలయ నగదుతో పాటు కప్‌ను అందజేసారు.

అలాగే తృతీయ విజేతగా నిలిచిన మీసేవ జట్టుకు కప్‌తో పాటు రూ.50వేల నగదును అందజేసారు. మారుమూల గ్రామంలో ఐపిఎల్ తరహాలో క్రికెట్ పోటీలు నిర్వహించి యువతకు ప్రోత్సహించిన స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును మంత్రి సవితమ్మ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో కాలువ శ్రీనివాసులు, ఎంఎస్ రాజు,గుమ్మనూరు జయరాం,వెంకటేశ్వరప్రసాద్,వెంకటశివయాదవ్ ఎంపిలు అంబికా లక్ష్మీనారాయణ,బికె పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దరామయ్య నాలుగు దశాబ్దాల నిజాయితీ మసకబార్చే చర్య ఇది
## - సాకే శైలజానాథ్

అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 5 గ్యారెంటీలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలనే రాజకీయ కుట్రతో ఒక అవినీతి మరకను సిద్దరామయ్యకి అంటించి తద్వారా రాజకీయ లబ్ది పొందాలని కేంద్రంలో ఉన్న బిజెపి గవర్నర్ కార్యాలయాన్ని అడ్డుపెట్టుకుని ఈ రాజకీయ దుశ్చర్యకు పాల్పడింది. కానీ గవర్నర్ లేదా విచారణ ఏజెన్సీ అంటిచాలనుకునే మరకలు సిద్దరామయ్య నిజాయితీ ముందు నిలబడవు. గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని నడుపు తున్న బిజెపి సిబిఐ, ఇడి, ఐటి లాంటి సంస్థలను తమ పార్టీ కార్యకర్తలుగా వాడు కొని దేశంలోని బిజెపి తన రాజకీయ ప్రత్యర్థి పార్టీలను, నేతలను, ఇబ్బంది పెట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటుంది. ఈ లాంటి ఏజెన్సీల, గవర్నర్ కార్యాలయాల నిర్ణయాలకు భయపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదు. బిజెపికి నిజంగా అవినీతి రూపుమాపాలనే ఉద్దేశ్యం ఉంటే అదే కర్ణాటకలో మిత్రపక్షం నాయకుడు కుమారస్వామి అవినీతి మీద ముందుగా గవర్నర్ విచారణను ఆదేశించాలి, లేదా బిజెపి నే తలైన శశికళజోళ్లే, మురగేష్ నిరాణీల మీద విచా రణ ఆదేశించాలి కానీ నిజాయితీ పరుడు ప్రజల నాయకుడు, ముఖ్య మంత్రి సిద్దరామయ్యనీ కాదన్నారు. ఇప్పటికైనా విచారణ సంస్థలను, గవర్నర్ కార్యాలయాలను బిజెపి తమ జేబు సంస్థలుగా వాడటం ఆపి బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగా స్ఫూర్తిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.


సాకే శైలజానాథ్

# కబ్జా దారుల నుంచి మా భూమిని కాపాడండి

అనంతపురం కల్చరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త

30 ఏళ్లగా సాగులో ఉన్న తమ భూమిని కొందరు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు సూర్యచంద్రరెడ్డి చిదంబరమ్మ దంపతులు ఆవే దన వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామం పెనకచర్ల పొలంలో ఉన్న సర్వే నెంబర్ 580 గల భూమిలో 30 ఏళ్లకుపైగా సాగులో ఉన్నామని బాధజతులు తెలిపారు. తమకు భూమి పట్టా ఇచ్చి 24 ఏళ్ల అవుతోందని బాధితులు తెలిపారు. కానీ ఇప్పుడు కొందరు తమ భూమిని లాక్కొని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అడ్డు వెళితే.. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. అడ్డు వెలితే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తామంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. తమ భూమికి సంబంధించిన హక్కు పత్రాలు మా దగ్గర ఉన్నాయని, కబ్జాకు ప్రయత్నం చేస్తున్న వారి దగ్గర భూమికి సంబంధించి ఏ పత్రాలు ఉన్నా తీసుకురావాలని కోరారు. పోలీసులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. బాధితులకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగలకుంట నరేష్‌కుమార్ రెడ్డి నిలబడ్డారు. ముకుందాపురం సూర్యచంద్రారెడ్డి, చిదంబరమ్మను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు రెడ్డి సంఘం వారికి అండగా ఉంటుందని తెలిపారు.


సంఘం నేతలకు చూపుతున్న హక్కు పత్రం

# విద్వేషాలతో కాకుండా సామరస్యంగా పరిష్కరించుకుందాం
## - రాష్ట్ర ముతవల్లీల అసోషియేషన్ అధ్యక్షులు షకీల్‌షఫీ

పామిడి, ఆగస్టు 18 ప్రభాతవార్త

మసీదులు, ధర్గాల సమస్యలను విద్వేషాలతో కాకుండా మతపెద్దల సహకారంతో సామరస్యంగా పరిష్కరించుకుందామని ముస్లిం సోదరులకు రాష్ట్ర ముతవ ల్లీల అసోషియేషన్ అధ్యక్షులు షకీల్‌షఫీ హితబోద చేశారు. పట్టణంలోని షాధీఖానాలో ఆదివారం మసీదుల ముతవల్లీలు, మతపెద్దలతో సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీ దులు, ధర్గాల ముతవల్లీల ఎంపిక, తొలగింపు విషయాల్లో అందరి ఆమోద యోగ్యకరంగా నిర్ణయాలు జరగాలని సూచించారు. ముతవల్లీల పదవీకాలం పూర్తి అయ్యేవరకూ ముస్లిం సోదరులంతా వారికి సహకరిస్తూ అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. వక్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మసీదులు, ధర్గాల అభివృద్దిలో ముస్లిం సోదరుల్లో సమన్వయంతో పాటు చైతన్యం చాలా అవసరం అని ఎవ్వరుకూడా ఘర్షణలు సృష్టించకుండా రెచ్చగొట్టే వాఖ్యలకు దూరంగా ఉండాలని విభేదా లకు తావివ్వకూడదని తెలియ జేశారు. ప్రభుత్వాల మార్పిడి జరిగినప్పుడల్లా రాజకీయ నా యకులు మసీదులు, ధర్గాల ముతవల్లీల తొలగింపుపై వత్తిడి తీసుకురావద్దని ముఖ్యంగా వీటి వ్యవహా రాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని అందు కు రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు ముతవల్లీలు, మతపెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర ముతవల్లీల అసోషియేషన్ అధ్యక్షులు షకీల్‌షఫీ

# బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా కురుగుంట మనోహర్
## -పదవి బాధ్యతలు ఇచ్చినందుకు బిజేవైఎం, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

బిజేవైఎం జిల్లా ఉపా ధ్యక్షులుగా కురుగుంట మనో హర్‌ను నియమిస్తున్నట్లు బిజేవై ఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ నియామక పత్రాన్ని ఆదివా రం అందజేశారు. ఈ సందర్భంగా కురుగుంట మనో హర్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ప్రజలు సుభిక్షంగా ఉండా లంటే నరేంద్రమోదీ బిజెపి ప్రభుత్వాన్ని బలపర్చడమే ఏకైక మార్గమని పేర్కొన్నారు. విద్యార్థి యువజన ప్రజా సమస్యలు ఏవి మా దృష్టికి వచ్చినా వాటి పరిష్కారమే దేయంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. భవిష్యత్తు కాలంలో జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచ ఏస్తా మని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతకు సహకరించిన బిజే వైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకి, బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీని వాసులుకి, బీజేవైఎం రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్‌కి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

విజయవాడలో ఎస్టియు రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమా వేశంలో విద్య ఉపాధ్యాయ సమస్యలైన జిఓ 117 రద్దు, పురపాలక, నగ రపాలక ఉపాధ్యాయుల పదో న్నతులు, పిఎఫ్, సిపిఎస్ ఎస్ అమౌంట్‌ని విత్‌డ్రా చేయడం, జీవో నెంబర్ 84 సవరణ, పని- సర్దుబాటులో మున్సిపల్ ఉపాధ్యాయులని మున్సిపాలిటీ పాఠశాలలోనే సర్దుబాటు చేయాలని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆగి పోయిన ఇంగ్లీష్ పదో న్నతులు, డిఎస్సీ -2003పాత పెన్షన్ వర్తింపు, స్కూల్ గ్రాంట్స్ తదితర సమస్యలపై అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శిలు ఎన్. రమణారెడ్డి, ఎస్.రామాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి కె.చం ద్రశేఖర్‌లు మాట్లాడారు. వీటిని ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయమని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎల్.సాయిశ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డిలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు,రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జేఏసి నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఉపాధ్యా య భవన్‌లో ఎస్సీ, ఎస్టీ బిసి, మైనార్టీ జెఎసిని నూతన కమిటీ ఎన్నిక సభాధ్యక్షులు రాముసా యక్, ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు జె.ఓబుళరాజు, రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కొడ వండ్ల రాష్ట్ర కమిటీని నియ మించారు. నగరంలోని జెపి భవనంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మహిళాధ్యక్షురాలు, అత్తార్ గౌసియా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గోవిందునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మీనుగుల లలిత, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కిషోర్, బత్తుల, బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ డాక్టర్ మౌహతిపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం


మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో శిక్షణ డాక్టర్ హౌహతిపై సామూహిక హత్యా చారం హత్య ఘటనను నిరసి స్తూ ఎపిటిఎఫ్ 1938 నేతలు అనంతపురం జిల్లా సర్వజన వై ద్యశాల ప్రాంగణంలో జూని యర్ డాక్టర్ చేస్తున్నటువంటి నిరవదిక నిరసన దీక్షల శిభిరా న్ని సందర్శిం చిన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ.. దేశ వ్యాప్తంగా కలకత్తాలో జరిగిన శిక్షణ డాక్టర్ మౌహతి ఉదంతాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని, నింధితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కుల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రఫిక్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాసరెడ్డి, శ్రీని వాసనాయక్, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజినేయులునాయక్, జిల్లా అకాడ మిక్ కమిటీ సభ్యులు అశోక్‌నాయక్, జిల్లా కార్యదర్శిలు సాయినాథ్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షులు నారాయణనాయక్, నగర మండల నాయకులు బాలాజీ నాయక్, శింగనమల మండల నాయకులు బాలనల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించండి

కదిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త

స్థానిక ఎపిఎస్‌ఆర్టిసి డిపోలో అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కదిరి ఎ మ్మెల్యే కందికుంట వెంకట ప్ర సాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టిసి బస్టాండ్‌లో కొ త్తగా వచ్చిన నాలుగు ఏపిఎస్ ఆర్‌టిసి బస్సులను ఎమ్మెల్యే రి బ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేతోపాటు టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల వల పవన్‌కుమార్‌రెడ్డి, డిపో మేనేజర్ మైనుద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ హరిత, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీరాంజనేయులు మృతి టిడిపికి తీరనిలోటు
## పరిటాల శ్రీరామ్,టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు18ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వీరాంజనేయులు మృతి టిడిపికి తీరనిలోటని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్,యువ నాయకుడు పరి టాల శ్రీరామ్. మండల, రాచానపల్లి గ్రామ నాయకులు పేర్కొన్నారు.ఆదివారం పరిటాల శ్రీరామ్,మండల,స్థానిక నాయ కులతో కలసి మృతుడు వీరాంజనేయులు నివాసనికి వెళ్లి ఆయన భౌతికాయానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళ్ళులంచి కుటుంబ సభ్యుల్దను పరామర్శించి అధైర్యపడకండి మీకు తెలుగు దేశం పార్టీ అదే విధంగా మా కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ జింకా సూర్యనారా యణ,మాజీ జెడ్పి టిసి మేకల వేణుగోపాల్, టిడిపి నాయకులు సాకే వీరాం జనేయులు, జయకృష్ణ,బిల్లానాగరాజు, అల్లీఫిరా, గోపాల్, అంజినేయులు, ఓబుళపతి,వెంకటప్ప,బుల్లెట్ రఫి,పుత్తా ఎర్రి స్వామి, కుల్లాయిబాబు,వీరేష్,వెంకటరాముడు, లక్ష్మినసింహ,గంగాధర,రమేష్, కార్యకర్తలు ఉన్నారు.


నివాళ్ళులర్పిస్తున్న పరిటాల శ్రీరామ్,టిడిపి నాయకులు.

# ప్రభుత్వ జీతం కావాలీ.... ప్రభుత్వ పాఠశాలలో చదువు వద్దా.
## - నేడు చదువు స్టేటష్ సింబల్‌గా తయారైంది

నంబులపూలకుంట, ఆగస్టు 18, ప్రభాతవార్త:

నెలకు రూ. 60వేల రూపాయలు జీతం తీసుకునే ప్రభుత్వ ఉపాధ్యా యుడి పిల్లలు నెలకు రూ. 10వేలు జీతం తీసుకునే ప్రైవేట్ టీచర్ దగ్గర చదువు చెప్పిస్తున్నాడంటే ప్రస్తుతం ప్రభుత్వ బడులు ఏ స్థాయికి దిగజారిపోయాయే తెలుస్తోంది. అంటే ఇక్కడ మనం ఆలోచించాల్సింది ఏంటంటే ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి వచ్చే జీతం కావాలి... కానీ చదువు వద్దు అన్నచందాన ఉంది. వివిధ శాఖల ఉద్యోగులు, ప్రభుత్వ నుండి నెలనెలవేలకు వేలు జీతాలు తీసుకొని వారి వారి పిల్లలను ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలో చదివించడం వలన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పేచదువు మీద నమ్మకం లేకుండా పోతోంది. యావత్ భారతదేశంలోని చిన్న స్థాయి ఉద్యోగి నుండి పెద్ద స్థాయి ఉద్యోగి వరకు వారి పిల్లలకు ఎందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివించడం లేదనీ, రెక్కాడితే కానీ డొక్కాడని సాధారణ నిరుపేద కుటుంబాలు కార్పోరేట్ పాఠశాలలో, ప్రైవేటు స్కూల్‌లో చదివించే స్థోమత లేక ప్రభుత్వ పాఠశాలలో పిల్లాలకు చదివించడం వల్ల ఈ కొద్దిపాటి ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ప్రస్తుతం చదువు ఒక హోదా చిహ్నంగా తయారైంది. నేడు సమాజంలో తల్లిదండ్రుల ధోరణి ఎలా ఉందంటే వారి పిల ్లలను ప్రైవే టు, కార్పోరేషన్ స్కూల్స్‌లో చది విస్తే ఉన్నత వ్యక్తులుగా, ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే చిన్నచూపు చూ స్తూ ఒక స్టేటష్ సింబల్‌గా తయారైంది. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు విద్యా సంస్థలకు ఏ మాత్రం తీసిపోకుండా విద్యార్థులను క్రమశిక్షణలో, విద్య లో, శారీరకంగా,మానసికంగా ఉన్నత స్థాయికి తీసుకెల్తోంది. గతంలోకి వెళితే ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో మంది మేధావులయ్యారు, అలాగే ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు, రాజకీయనాయకులు, దేశాన్ని కూడా పరిపాలించే మేధావులయ్యారు. ప్రభుత్వం నుండి జీతం తీసుకునే ప్రతి ఒక్కరూ వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివిం చాలని ఒక చట్టం తీసుకువస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదం డ్రులు, మేధావులు కోరుకుం టు న్నారు. ఇలా అయిన ప్రభుత్వ పాఠశా లలు పూర్వవైభవం వస్తుందని విద్యా మేధావులు కోరుకుంటున్నారు.



ప్రభుత్వ పాఠశాల

# రాష్ట్రస్థాయి బాలబాలికల హ్యాండ్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త

కందికుంట నారాయణమ్మ మెమోరియల్ 46వ రాష్ట్రస్థాయి బాలబాలికల హ్యాండ్ బాల్ పోటీలను స్థానిక ఎస్‌టిఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. తొలుత హ్యాండ్ బాల్ పోటీలకు హాజరైన క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతులు మీదుగా షీల్డ్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు పవన్ కుమార్‌రెడ్డి, వివిధ జిల్లాల నుంచి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్


గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

# ప్రజాసమస్యల పరిష్కారవేదికకు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి - తహశీల్దార్ నాగరాజు

యల్లనూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తహశీల్దార్ నాగరాజు పేర్యొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వస్తారని కావునా వారి సమస్యలను పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధి. కారులు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ తెలియచేశారు.


తహశీల్దార్ నాగరాజు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## - డాక్టర్ లోకేష్‌కుమార్

యల్లనూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని డాక్టర్ లోకేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. వర్షంనీరు నిల్వ వుండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ నీరు నిల్వ వున్న ప్రాంతాల్లో మలేరియా, తదితర వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు పెరుగుతాయన్నారు. కావునా నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా పాటించాలన్నారు. అదేవిధంగా శుభ్రమైన ఆహారాన్ని భుజించాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను మొదట నీటితో శుభ్రం చేసుకుని వాడుకోవాలని ఆయన తెలియచేశారు.


డాక్టర్ లోకేష్‌కుమార్

# ఆంజినేయులుని పరామర్శించిన విహెచ్‌పిఎస్ పెద్దన్న

కూడేరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజ కవర్గం కూడేరు మండలం శివరం పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర డెలిగేట్ నెంబర్ వడ్ల ఆంజినేయులు, అనారోగ్యంతో గత వారం రోజులుగా అనంతపురం జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎంఆర్‌పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, తదితరులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆంజినే యులు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తొందర్లోనే ఆరోగ్యం కుదుట పడుతుందని ఆయనకు మనోధైర్యాన్ని నింపారు.


కాంగ్రెస్ నాయకుడిని పరామర్శిస్తున్న పెద్దన్న

# అంబరాన్నంటిన కళ్యాణదుర్గం ప్రీమియర్ లీగ్ 2024 ఫైనల్
## - ముఖ్య అతిథిగా పాల్గొన్న బిసి సంక్షేమం, చేనేత శాఖ మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి సవిత


కార్యక్రమానికి హాజరైన నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

జిల్లా చరిత్రలోనే మొట్టమొదటి సారి కళ్యాణదుర్గంలో ఇక్కడి యువతలో ఉన్న ప్రతిభ వెలికి తీయాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో, యూట్యూబ్ లైవ్‌తో ఎనిమిది ఫ్రాంచైజీలతో గత నాలుగు రోజులుగా జరుగుతున్న కెపిఎల్ 2024 క్రికెట్ పోటీలలో నేడు ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌కు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమం, చేనేత శాఖ మంత్రి ఎస్.సవితమ్మ, అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థ సారధి, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంఎస్.రాజు, గుమ్మనూరు జయరామ్ తదితరులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో టీమ్ గరుడ జ్ఞానభారతి వర్సస్ ఆర్తిక్ కింగ్స్ పోటీ పడగా ముందుగా కార్తిక్ కింగ్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

# వైద్య విద్యార్థినిపై అత్యాచారం ఆపై హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి - సిఐటియు


కొవ్వొత్తులతో నిరసన చేస్తున్న సిఐటియు నాయకులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 18, ప్రభాతవార్త : కోల్‌కతా వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన నింది తులను కఠినంగా శిక్షించాలని సిఐటియు ఆధర్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. అల్లరి మూకలు వ్యవ హారం సభ్యసమాజం తలిదించుకునేలా ఉందన్నారు. ఇలాం టి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడో ఒ చోట మహిళలు అవమానాలకు గురౌవుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైర రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బెంగాళ్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుళ్లాయప్ప, కో కన్వీనర్ శ్రీరాములు, ఎమ్మా ర్పిఎస్ లక్ష్మీపతి, సర్పంచ్ గోవిందు, శ్రీనివాసులు, లక్ష్మేనాయక్, మునీ, కమలమ్మ, హైదర్‌వలీ, ఆనంద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ


నూతన వధువరులను ఆశీర్వదించిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ

కూడేరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలగళ్లగ్రామంలో ఆదివారం తలారి నాగేంద్ర కుమారుడైనటువంటి తలారి జగదీష్ రజిత యొక్క వివాహం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ యొక్క కార్యక్రమానికి శ్రీధర్ చౌదరి, ముఖ్య అతిథులుగా వచిచ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ జయరాం, బోయ వెంకటేష్, టిడిపి నాయకులు, కలగళ్ళ రగామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి తలారి రంగయ్య


నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి తలారిరంగయ్య

కూడేరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలగళ్లగ్రామంలో ఆదివారం తలారి నాగేంద్ర కుమారుడైనటువంటి తలారి జగదీష్ రజిత యొక్క వివాహం కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మాజీ ఎంపి తలారిరంగయ్య ముఖ్య అతిథులుగా వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టవైఎస్ ఆర్సిపి నాయకులు కలగళ్ళ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

04ATP18_04ATP18.qxd 18-08-2024 PM 11:12 Page 1



# సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త

మడకశిర మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉదయాన్నే కాలినడక చేపట్టినట్లు ఎమ్మెల్యే రాజు అన్నారు. ఆదివారం 1, 3, 4, 6 తదితర వార్డు కాలనీలలో నగర పంచాయితీ అధికారులతో ఏఈ మురళీ, తేదేపా కౌన్సిలర్లు, నాయకులకు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే రాజు ఉదయాన్నే కాలినడక చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. మడకశిర నగర పంచాయితీలో 20 వార్డులు ఉన్నాయని వారంలో ఒకసారి నాలుగు నుంచి ఐదు వార్డులలో పర్యటించి కాలనీల్లో స్వయంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వార్డులో పారిశుద్ధ్యం లోపించిందని వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దశల వారీగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఒకటవ వార్డు శివపు రంలో స్మశాన వాటికకు దారి, వీధి దీపాలు తాగునీటి కాలనీలలో బోరు వేయించానలి ప్రజలు కోరగా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 4వ వార్డులో తాగునీటి సమస్యపై కౌన్సిలర్, ప్రజలతో చర్చించిన ఎమ్మెల్యే, పరిష్కరించాలని మున్సిపల్ ఏఈ మురళీధర్‌కు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులకు ఎమ్మెల్యే రాజు సూచించారు. పంట పొలాల్లో వేరుశెనగ, పంటను పరిశీలించి, అనం తరం ఆకుకూరలను పండించే రైతుతో కాసేపు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహర్, సత్య సాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు హనుమంతు, శ్రీని వాసులు, శీనప్ప, ఉమాశంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మ రాజు, నాయకులు అంజి, అశ్వత్తనారాయణ, నల్లమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



మూడవ వార్డులో మహిళలతో సమస్యలనుతెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు



రైతులతో గిట్టుబాటు ధరను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు

# మంత్రి నారాయణతో మున్సిపల్ యూనియన్ లీడర్ కప్పల నాగభూషణ్ బేటి

## - పలు సమస్యలు మంత్రి దృష్టికి

అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో

నెల్లూరులో మున్సిపల్ యూనియన్ నాయకత్వంలో మంత్రి నారాయణను పలు సమస్యలు నివేదించినట్లు ఆదివారం మున్సిపల్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షురాలు కప్పలనాగభూషణ్ తనను కలిసిన విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో బకాయి వేతనాలు, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి, కరోనా సందర్భంగా అదనంగా పని చేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని విన్నవించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు చర్చించడానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయమని కోరగా మంత్రి స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్లను చేర్పులు మార్పులు చేయాల్సి ఉంది అని, అనంతరం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, పై సమస్యలు పరిష్కారం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరగా అందుకు మంత్రి స్పందిస్తూ మున్సిపల్ యూనియన్‌తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తాం అందులో చర్చిద్దామని హామీ ఇచ్చారని చెప్పారు. మంత్రి వద్దకు వెళ్లిన అనంతపురం నగరానికి చెందిన మున్సిపల్ యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు కప్పల నాగభూషణ కుమార్తె షణ్ముఖ సాయి ప్రియను ఏం చదువుతున్నావని మంత్రి ప్రత్యేకంగా పలకరిస్తూ ఐదవ తరగతి చదువుతున్నట్లుచెప్పగా బాగా చదువుకోవాలని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కల్పన షణ్ముఖ సాయి ప్రియ క్రీడలలో మంచి ప్రతిభ ఉందని మంత్రికి వివరించగా ఆర్చురి స్పోర్ట్‌లో స్టేట్ లెవెల్, నేషనల్ ఆడడం జరిగిందని వివరించారు. ఆర్చరీస్పోర్ట్స్ ఎక్కడ కోచింగ్ ఇప్పిస్తున్నారని మంత్రి వివరాలు అడగగా అనంతపురం లక్ష్మిసెనర్జీ స్కూల్‌లో కోచింగ్ ఇప్పించడం జరుగుతోందన్నారు. అందుకు ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున ఖర్చు అవుతుందని వివరించగా మంత్రి షణ్ముఖ సాయి ప్రియకు రెండు సంవత్సరాలకు కోచింగ్ ఫీజు 25,000కు చెక్ సోమవారం లోపు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మున్సిపల్ శాఖ మంత్రికి పి.నారాయణకి షణ్ముఖ సాయి ప్రియ కుటుంబ సభ్యులు, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు ధన్యవాదాలు తెలియజేశారు.



కప్పల నాగభూషణ్ కుమార్తె షణ్ముకతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

# కందికుంట నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రం

కదిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త

కందికుంట నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో టెట్, డిఎస్సీ అభ్యర్థులకు కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లిలోని స్పేస్ కళాశాలలో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ కేంద్రాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, స్పేస్ కళాశాల కరస్పాండెంట్ ప్రశాంత్ వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ పాలవల పవన్‌కుమార్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తననుంచి ఎలాంటి ఆర్థిక సాయం లేకుండా తన తల్లి కందికుంట నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన కోఆర్డినేటర్ నగేష్‌కు అభినందించారు.

భవిష్యత్తులో కోచింగ్ సెంటర్ వేలా ది మంది విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చే విధంగా అభివృద్ధి చెందాలని, కోచింగ్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయ బృందానికి ఎమ్మెల్యే అ భినందించారు. శాశ్వితంగా కదిరిలో కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని సైతం అందిస్తానని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో అనిల్ కుమార్‌రెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు, కోచింగ్‌కు హాజరైన అభ్యర్థులు పాల్గొన్నారు.



కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, స్పేస్ కళాశాల కరస్పాండెంట్ ప్రశాంత్



కళాశాల మైదానంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

# అగ్రిగోల్డ్ ఆస్తులను పరిరక్షించాలి

## - అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## - అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు

కూడేరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులను కాపాడాలని లబ్దిదారులకు న్యాయంచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కూడేరు మండలం, పర్సున్ అనంత అగ్రిగోల్డ్ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకు అగ్రిగోల్డ్ బూములు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో జోగి రమేష్‌కు మారుడు అగ్రి గోల్డ్ ఆస్తులను, ఆక్రమించుకు న్నా రన్నారు. గత రెండు ప్రభుత్వాలు మా రిన అగ్రిగోల్డ్‌లో బాధితుల సమస్యలు తీరలేదన్నారు. మరల ముఖ్య మంత్రి గా చంద్రబాబునాయుడు కావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం అగ్రిగోల్డ్ లబ్దిదారులకు వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫార్ఛ్యాన్ అనంత అగ్రిగోల్డ్ పొలంలో పక్కనే ఉన్న వంటశాలను ఆక్రమించుకొని, కొందరు ప్లాట్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అని దాదాపు 221 ఎకరాలకు 45 సెంట్లు గల అగ్రిగోల్డ్ భూములు, అనేక మంది రాజకీయ నాయకులను అధికారులు పిలిచి ప్లాట్లు వేసి పర్సన్ అనంతను ఏర్పాటు చేశారు అన్నారు. దీంతో కొంత మంది ప్లాట్లు కొనుగోలు చేసి ఉండగా మరి కొంత మంది ఆక్రమించుకున్నా రన్నారు. ఈ సమస్యలను ము ఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందు కు ఈ నెల 28న అమరావ తిలో సమావేశం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ రాష్ట్ర సహాయ కా ర్య దర్శి సిద్దేశ్వర్, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, అగ్రి గోల్డ్ జిల్లా గౌరవాధ్యక్షులు నారా యణ స్వామి, ప్రధాన కార్య దర్శి కుళ్లాయప్ప, జిల్లా సహాయ కార్యదర్శి ధనుం జయ, సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరగ సభ్యు లు బి.కేశవరెడ ఇడ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, జిల్లా కార్య వర్గ సభ్యులు కుళ్లాయిస్వామి, సత్యసాయిజల్లా కార్యవర్గ సభ్యులు మధు, ఉరవకొండ నియోజకవర్గం సిపిఐ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున, సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కమిటీ సభ్యులు మంచి నీళ్ల వర ప్రసాద్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నేతలు

# ఆత్మా సీతారామ దేవాలయంను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ వినూత్న

శింగనమల, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన అతిపురాతనమైన ఆత్మాసీతారామ దేవాలయంను ఆదివారం ట్రైనీ కలెక్టర్ వనూత్న సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ట్రైనీ కలెక్టర్ వినూత్నను ఆశీర్వదించారు. పూజ అనంతరం గ్రామస్తులను అర్చకులను స్వామివారి విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రస్తుతం దేవాలయాని కి కావాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్ఐ హనుమాన్‌ప్రసాద్, వీఆర్ఓ తాతయ్య, గ్రామస్తులు సత్యనారాయణ, సురేష్, వెంకటేష్, నాగమణి, సత్తి, వెంకటనారాయణ, శివ, సూర్యప్రకాష్, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



: ట్రైనీ కలెక్టర్ వినూత్నను ఆశీర్వదిస్తున్న అర్చకులు



ఆత్మారామ దేవాలయం విశిష్టత తెలుసుకుంటున్న ట్రైనీ కలెక్టర్ వినూత్న

# తుంగభద్ర జలాశయానికి గేటు అమర్చడంలో ఇంజనీర్ల కృషి అమోఘం

## -వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన 19వ క్రస్టు గేటు స్థానంలో స్టాప్ లాగ్ తాత్కాలిక గేటు ఏర్పాటు పనులు పూర్తి చేయడంలో ఇంజనీర్ల కృషి అమోఘమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి కొనియాడారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జలాశయం గేటు కొట్టుకుపోవడంతో రాయలసీమ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన చెందారని ముఖ్యంగా అనంతపురం జిల్లా రైతులు తీవ్ర నిరాష నిస్ప ృహలకు లోనయ్యారన్నారు. ఈ పరిస్థితుల్లో తుంగభద్ర బోర్డు అధికారులు ఇంజనీర్లు, వందలాది మంది సిబ్బంది చమటోడ్చి స్టాప్ లాగ్ అమర్చే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు.

ఇందుకు కృషి చేసిన ఇంజనీరింగ్ నిపుణుడు కన్న య్యనాయుడు, మండలి కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పర్యవేక్షణ ఇంజనీరు శ్రీకాంత్‌రెడ్డికి, పనుల్లో రేయింబవళ్లు చెమటోడ్చిన ఇంజనీర్లు, నిపుణులైన కార్మికులు, క్రేన్ ఆపరేటర్లు, ప్రత్యక్షంగా, పరోక్షంగా చేయూతనందించిన ప్రతి ఒక్కరికి అనంతపురం జిల్లా ప్రజలు, రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ముఖ్యంగా వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి కర్నాటక ముఖ్య మం త్రి సిద్దరా మయ్య, నాలుగు రోజులపాటు అక్కడే ఉండి పర్య వేక్షించిన మంత్రి జమీర్ అహ మ్మద్‌ఖాన్, మండలి కార్యదర్శి రాధాకృ ష్ణారె డ్డి, తదితరులకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కృతజ్ఞ తలు తెలియజేశారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# ఉరవకొండలో కుళాయి నీళ్లు తాగితే రోగాలు ఖాయం..!

## - తూతూమంత్రంగా ఫిల్టర్ చేసిన నీటిని రక్షిత మంచినీటి పేరుతో సరఫరా - రంగు మారి, బంకమట్టితో కలిసిన నీటిని తాగితే రోగాలు ఖాయమంటున్న ప్రజలు - నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లో పాడుబడిపోయి నీటిని శుద్ధి చేయని ఫిల్టర్ బెడ్లు

ఉరవకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త

ఉరవకొండలో కుళాయిలకు సరఫరా అవుతున్న నీటిని తాగితే రోగాల బారిన పడటం ఖాయమని చెప్పవచ్చు. తుంగభద్ర జలాశయం నుండి హెచ్ ఎల్‌సీ కాలువకు నీటిని విడుదల చేసిన తరువాత కుళాయిలకు 10 లేదా పక్షం రోజులకు ఒకసారి పట్టణంలో కుళాయిలకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే నీటిని తూతూమంత్రంగా శుద్ధిచేసి కుళాయిలకు రక్షిత మంచినీటి పేరుతో సరఫరా చేస్తుండగా ఆ నీరు తాగడా నికి ఎంత మాత్రమూ పనికిరాకుండా రంగుమారి బంకమట్టి కలిసి ఉంటో ంది. హెచ్ఎల్‌సీ కాలువకు నీళ్లు వచ్చాయి ఇకపై పట్టణంతోపాటు సీపీడబ్ల్యూ స్కీమ్ పరిధిలోని మిగిలిన 8 గ్రామాలకు రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతుందనుకుంటే అందుకు భిన్నంగా 10 నుండి పక్షం రోజులకు ఒక సారి నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే సరఫరా చేసే నీటి శుద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకపోవడంతో రంగుమా రిన నీటి కుంటల్లో నిలబ డినట్లు ఉన్న నీటిని తాగి ప్రజలు రోగాల బారిన పడాల్సి వస్తోంది. హెచ్ఎల్‌సీ నుండి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటిని పంపింగ్ చేసుకొంటూనే మరోవైపు కాలువ నుండి నేరుగా ఫిల్టర్ బెడ్లకు అక్కడి నుండి పంపులకు నీటి అందించి కుళాయిలకు నీటిని సరఫరా చేస్తుండటంతో కాలం చెల్లిన ఫిల్టర్ బెడ్లు నీటిని సక్రమంగా శుద్ధి చేయడం లేదని తెలు స్తోంది. ఫిల్టర్ బెడ్లను మరమ్మతులు చేయడం, ఆధునికీకరించడానికి కావలి నంత సమయం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులవద్ద ఉన్నా దానిపై దృష్టి సారించకుండా చేతులు కాలాక ఆకులు పట్టు కున్న చందంగా తీరా హెచ్ఎల్‌సీ కాలువకు తుంగభద్ర జలాశయం నుండి నీటి విడుదల జరిగిన తరువాత సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని 5 ఫిల్టర్ బెడ్లలో పేరుకుపోయిన పాచిని తొలగించి అదే ఇసుకను కింద..మీద చేయడం మాత్రం చేసి చేతులు దులుపుకున్న ఫలితంగా నేడు ఆ ఫిల్టర్ బెడ్లు నీటి శుద్ధి సామర్థ్యాన్ని కోల్పోయినట్లు తెలుస్తోంది. అడిగేవారు లేరన్నట్లు తూ తూమంత్రంగా శుద్ధి చేసిన రంగు మారిన బంకమట్టితో కలిసిన కలుషిత నీటిని కుళాయిలకు సరఫరా చేస్తున్నారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల్లో అధిక భాగం ప్రజలు ఆ నీటిని సేవిస్తూ వాంతులు, విరేచ నాల బారిన పడుతుండగా కలిగిన వర్గాలకు చెందిన ప్రజలు ప్రైవేటు నీటి శుద్ధి ప్లాంట్ల నుండి తెప్పించుకొంటున్న శుద్ధ నీటిని తాగుతూ కొళాయిలకు రక్షిత మంచినీటి పేరుతో సరఫరా అవుతున్న నీటిని ఇంటి ఇతర అవసరాలకు వాడుకొంటున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి శుద్ధిపై ఇప్పటికైనా దృష్టి కేంద్రీకరిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది





కుళాయిలకు సరఫరా అయిన రంగు మారిన బురద నీరు



నింబగల్లు గ్రామంలోని సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన ఫిల్టర్ బెడ్లు

# ట్రాన్స్‌కోలో బలిపశువులవుతున్న ఒప్పంద కార్మికులు

## - మ్రోగుతున్న ప్రమాదఘంటికలకు బాధ్యులెవరు - అధికారుల హుకుం జారీ - ప్రాణాలు హరి

కదిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త:

వారంత పొట్టకూటికోసం విధులలోకి చేరిన కార్మికులు, తమకున్న కొద్దిపాటి విద్యతో, ప్రతిభతో ఇటీవలే విద్యుత్ శాఖలో ఒప్పంద కార్మికులుగా విధులలోకి చేరారు. చదువుకున్న ఐటిఐ సాంకేతిక విద్యతో చిన్నపాటి ఉద్యోగాన్ని సంపాదించుకున్నవారు. వారికి కనీసం ట్రాన్స్‌కో శాఖ కనీస శిక్షణ ఇవ్వకుండా వారికి చిన్నపాటి మెలుకువలు కూడా నేర్పకుండా తమ పబ్బం గడుపుకోవడానికి వారికి ఇష్టం వచ్చినట్లుగా వారిని వాడుకొని విద్యుత్ ప్రమాదాలకు గురిచేస్తూ వారి ప్రాణాలమీదకి తెస్తున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ లైన్‌ల పునరుద్దరణ 11కెవి, 33కెవి పెద్ద లైన్‌ల పనులను విరివిగా చేయిస్తున్నారు. అయితే ఇక్కడ జరిగే పనులకు రెగ్యులర్ ఉద్యోగులతో పనులను చేయాల్సి ఉంది. ఆ శాఖలో అంతంత మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు పనిచేస్తుండగా సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్న తాధికారులు కావచ్చు క్రింది స్థాయి లైన్‌మెన్, అసిస్టెంట్, జూనియర్ లైన్‌మెన్, హెల్పర్‌లతో పని చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో తమ అధికారదర్పం ఉపయోగించి ఒప్పంద కార్మికులపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చీ వారి పీకపై కత్తిపెట్టి మరీ వారితో విధులను చేయించుకొని నిండు నూరేళ్ల జీవితాన్ని విద్యుత్ ప్రమాదాలకు బలిచేస్తూ తమ ఆదిపత్యాన్ని కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది.

వాస్తవానికి ప్రభుత్వం జారీ చేసిన నియ మ నిబ ంధనలలో భాగంగా ఒప్పంద కార్మికులకు ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్ బకాయిలు, ఆ శాఖలకు సంబంధించిన ఇతర కార్యక లాపాలకు మాత్రమే వారిని ఉపయోగించుకోవాల్సి ఉంది. అయితే ఇందుకు భిన్నంగా వారిని తమ పనులను చక్కపెట్టుకోవడానికి విద్యుత్ శాఖ లోని కొంత మంది రెగు ్యలర్ ఉద్యోగులను మినహాయించి వారిని ఇష్టాను రీతిగా వాడుకుంటూ ప్రమాదాల మీదకు తరుపుతున్నట్లు విమర్శలు వెళ్ళువె త్తుతు న్నాయి. ఈ నేపథ్యంలోనే నల్లమాడ మండల పరిధిలోని కొత్తపల్లి తండా వద్ద ఏ మాత్రం అనుభవం లేని, అరా కొరాగా పనిచేసే తుమ్మల అరాఫత్ అనే ఒప్పంద కార్మికుడికి లైన్‌మెన్‌తో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ సదరు అరా ఫత్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకొని బ్రేక్‌డౌన్ అయిన విద్యుత్‌తీగలను మరమ్మత్తులు చేయాలని తమ ఆదిపత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిసింది. ఇంతవరకు కథ బాగానే ఉంది... అసలు ఏ విద్యుత్ లైన్‌లలో విద్యుత్ సరఫరా అవుతోంది, దేనికి సదరు లైన్‌మెన్ ఎల్‌సి తీసుకున్నారు అన్న విషయాలు కూలంకుశంగా పరిశీలించకుండా మొబైల్ ఫోన్‌లోనే విద్యుత్ స్థంబం ఎక్కి మరమ్మత్తులు చేయాలని ఆదేశించినట్లు బాధితుడు అరాఫత్ వాపోతున్నాడు. మరమ్మత్తు చేసే విషయాన్ని లైన్‌మెన్ చెప్పక పోవడం, తోటి ఒప్పంద కార్మికుడు చేసిన ఒత్తిడి కారణంగా అరాఫత్ తీవ్ర విద్యు త్‌ఘాతానికి గురై మంటలు వ్యాపించి ఒళ్ళంగా కాలిపోయి ప్రస్తుతం కొట్టుమిట్టాడుతున్న పరిస్థితికి వీరు కారణ భూతులుగా నిలిచారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యుత్ తీగలను మరమ్మత్తులు చేసే సమయంలో లైన్‌మెన్, ఇంజనీర్‌లు కలిసి అక్కడ పనులను పర్యవేక్షించాల్సి ఉంటుంది. అలా కాకుండా ఏ మాత్రం అనుభవం లేని ఒప్పంద కార్మికులకు ఇలాంటి పనులను బలవంతంగా రుద్ది వారి అనుభవరాహిత్యాన్ని కూడా గమనిం చకుండా కేవలం మొబైల్ ఫోన్‌లలో మరమ్మత్తులు చేయాలనీ ఆదేశాలు ఎలా జారీ చేస్తారో అన్న విషయం ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మిగిలింది. ట్రాన్స్‌కో శాఖలో 60శాతంకు మంది పైగా ఉద్యోగులు తాము ఉన్నచోట పనిచే యకపోగా ప్రైవేటు వ్యక్తులను పెట్టుకొని తాము చేయాల్సి విధులను వారితో చేయిస్తూ తమ సొంత పనులలో నిమగ్నమైట్లు ఆరోపణలు గుప్పుమ ంటున్నాయి. రెగ్యులర్ ఉద్యోగులు అయిన వీరిపై ఒక వేళ ఎవరైనా ఫిర్యాదు చేసినా, ఇలాంటి విద్యుత్ ప్రమాద సంఘటనలు జరిగినా ఓ వైపు ట్రాన్స్‌కో అధికారులు, మరోవైపు రాజకీయ నాయకుల అండతో పేట్రేగిపోయి లక్షల రూపాయల తాయిలాలు సమర్పించుకొని తప్పించుకొని తిరుగుతున్న ట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అసలు ఒప్పంద కార్మికులకు విధులను పురమా యి ంచాల్సింది ఎవరు, వారికి ఏ పనులు కేటాయిం చాలన్న సందే హాలు ప్రస్తు తం ప్రశ్నార్థకంగానే మిగిలిపోయాయి. రెగ్యులర్ ఉద్యోగులు తమ విధులను పక్కనపెట్టి తమ స్వంత కార్యకలాపాలలో మునిగి తేలుతూ ఇటీవలే విధుల లోకి చేరిన ఒప్పంద కార్మికులపై పెత్తనం చలాయిస్తూ, వారి చేయాల్సిన పనిని మొత్తం వారికి అప్పచెప్పిచేతులు దులుపుకుంటూ తమ హవాను కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా కొత్తపల్లి తండాలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఒప్పంద కార్మికుడైన తుమ్మల అరాఫత్‌కు జరిగిన విద్యుత్ ప్రమాదానికి ట్రాన్స్‌కో రెగ్యులర్ ఉద్యోగులే కారణమన్న విమర్శలు సర్వంత్రా వెళ్ళువెత్తుతున్నాయి. ఇప్పటికైన ట్రాన్స్‌కో ఉన్న తాధికారులు స్పం దించి అరాఫత్ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్య లు తీసుకొని అతనికి న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

## - కామ్రేడ్ ఎం.వి.రమణ పోరాట స్ఫూర్తిని విప్లవ శ్రేణులు అనుసరించాలి - సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



ఎంవి.రమణ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఐ అగ్ర నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్దయర్శి కె.రామకృష్ణ



సభకు హాజరైన పార్టీ కార్యకర్తలు, అభిమానులు

అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో

నిత్యావసర వస్తువులు విపరీతంగా ఉంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని దాని మోడీని ఇంటికి పంపా ల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జాతీయ కార్య దర ఇశ నారాయణ అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా కమ్యునిస్టు పార్టీలు వివిధ రూపాయల్లో చేసే ఉద్యమాలకు ప్రజలు సహకరించాలని, కామ్రేడ్ ఎంపి విరమణ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక లలిత కళపరిషత్‌లో దివంగత సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎంవి.రమణ సంస్మరణ సభకు అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జాఫర్ సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, జి.ఓబులేసు, జి.ఈశ్వరయ్య, రాజు కార్యవర్గ సభ్యులు కె.రామాంజినేయులు, ఏఐఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్ హాజరై దివంగత ఎంవి రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ.. ఎంవి రమణ సుమారు 60 సంవత్సరాలపైగా సుదీర్ఘకాలం విప్లవోద్యమంలో పని చేశారన్నారు.

కామ్రేడ్ రమణ మరణం పార్టీకి విప్లవోద్యమానికి కాకుండా పిడిత వర్గాలకు ఎనలేని లోటు అన్నారు. పార్టీకి పూర్తిగా అంకితమైన ఆయన ప్రజా జీవితంలో సమగ్రత, నిరాడంబరత వంటి ఉన్నత ప్రమాణాలను నెలకొల్పారని, క మ్యునిస్టు సమాజ స్థాపన లక్ష్యంగా పని చేసిన ఎంవి.రమణ చివరి శ్వాస వరకు తన ఆశయం లక్ష్యం కోసం పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే మన కర్తవ్యం అన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని పాసిజంలోకి తీసుకెళ్తుందని దేశంలో ప్రజాస్వామ్యం అనేది ప్రశ్నగా మిగిలిపోయిందని నారాయణ పేర్కొన్నారు. దేశ చరిత్రలో అత్యంత ఆస్మార్తత ప్రజా వ్యతిరేక పాలకనుగా మోడీ చరిత్రహీనుడిగా మిగిలిపోతున్నారన్నారు. అధిక ధరలతో పేదల నడ్డి విరుస్తున్న కార్పోరేట్ మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన చారిత్రక కర్తవ్యం ప్రజలపైన ఉందని అందుకు కమ్యునిస్టు పార్టీలకు ప్రజల సహకరిస్తే అది సాధ్యమన్నారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. కామ్రేడ్ రమణ కమ్యునిస్టు పార్టీలో పాత నాయకుల తరానికి కొత్త తరానికి వారధిలా పని చేశారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ నాయకులతో సైతం కలిసి పని చేసిన అనుభవంతో కొత్తతరం నాయకులకు పలు సూచనలు ఇచ్చేవారు అన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమంలో ఆ రమణ పాత్ర చెప్పుకోదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కామ్రేడ్ రమణ కన్వీనర్‌గా పని చేశారన్నారు. విద్యార్థి దశలోనే కమ్యునిస్టు భావాజాలం అందిపుచ్చుకొని హైదరాబాద్‌లో డిగ్రీ పూర్తి చూసి ఎంఏ చేస్తూనే పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

అదే విధంగా రమణ ఒక ప్రధానమైన సిపిఐ ప్రతిక న్యూఏజ్ రిపోర్టర్‌గా పని చేసే వారిని కుటుంబ సమస్యల దృష్ట్యా కళ్యాణదుర్గం దుర్గం మతం మార్చవలసి వచ్చింది అన్నారు. కళ్యాణదుర్గంలో కామ్రేడ్ రమణ అనేక భూ పోరాటాలు ఉద్యమాలు ఊపిరి పోశారన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ..రాయలసీమ కరువు నివారణ ఉద్యమ సృష్టి కర్తలో రమణ కూడా ఒకరని, రమణ ఉన్నత చదువులు చదివినా ఎటువంటి ఆర్థిక సంపాదన వైపు పోకుండ తన కుటుంబాన్ని సైతం సమాజ సేవకు తనవంతు సహకారం తోడ్పాటును ఇచ్చే విధంగా తీర్చి దిద్దడంలో గొప్ప దన్నారు. సభలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిలు పి.నారాయణస్వామి, మల్లికార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, అనంతపురం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాదా గాంధీ, వైసీపీ జిల్లా నాయకులు అనంతపురం మున్సిపల్ కార్పోర ఏషన్ డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఎస్‌యుసిఐ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు, మాజీ సిపిఐ నాయకులు శ్రీనివాసుల నాయుడు, ఐదుకల్లు రవీంద్రనాథ్, వి.కె.రంగారెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, సి.ఎం.బాషా, ఎస్‌కె.యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్‌బాబు తదితరులు తమ ప్రసంగాల్లో కామ్రేడ్ రమణ చేసిన పోరాటాలను జిల్లా సమస్యల కోసం చేసిన ఉద్యమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు వై.సూర్యనారాయణరెడ్డి ఉరవకొండ, శివన్న, సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.సంజీవప్ప, జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, సి.లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.